ఓం

శ్రీసద్గురు పరబ్రహ్మణే నమః.

వేదాంత కఠిన పదార్థ మంజరి.

ఇయ్యది

గంజాం జిల్లా. బ్రహ్మపుర నివాసులగు

పూడిపెద్ది - సాంబశివరావు గారిచే

సకల ముముక్షువుల

కత్యంతోపయోగ నిమిత్తమై

సకల గ్రంథంబులలో సంగ్రహించి

వ్రాయబడినది.

చెన్నపట్టణము

ప్రాంతవాకిలి పేటయందుండు

పమ్మి - త్యాగరాయ సెట్టిగారి

శ్రీరాజరాజేశ్వరీ నికేతన ముద్రాక్షరశాలయందు

ముద్రించి ప్రకటింపబడెను.

1915. సం.

ఓం

శ్రీసద్గురు పరబ్రహ్మణేనమః.

వేదాంత కఠిన పదార్థ మంజరి.

ఇయ్యది

గంజాం జిల్లా. బ్రహ్మపుర నివాసుఁడగు

పూడిపెద్ది - సాంబశివరావుగారిచే

సకల ముముక్షువుల

కత్యంతోపయోగ నిమిత్తమై

సకల గ్రంథంబులలో సంగ్రహించి

వ్రాయఁబడినది.

చెన్నపట్టణము

ప్రాతచాకలపేటయందుండు

పమ్మి - త్యాగరాయ సెట్టిగారి

శ్రీరాజరాజేశ్వరీ నికేతన ముద్రాక్షరశాలయందు

ముద్రించి ప్రకటింపఁబడియె.

1915. సం.

వెల ౮ అణాలు.

వేదాంత గ్రంథముల ప్రకటన.

వేదాంత కరిని పదార్థమంజరి.	0—4—0
పునర్జన్మ సందేహ నివర్తిని.	0—4—0
సద్యోముక్తిబోధిని.	0—5—0
వేదాంత ప్రశ్నోత్తర ముక్తావళి.	0—6—0
అనుభవానంద దీపిక.	0—6—0
మృత్యుంజయబోధిని.	0—2—0
సహజాద్వైతానుభవప్రకాశిక.	0—2—0
వేమనయోగివిరచిత వేదాంత సిద్ధాంతము. పద్యములును తాత్పర్యమును కలసి, (రెండవభాగము) ౫౦౧ - వ పద్యము మొదలు ౧౦౦౦ పద్యముల వరకుండును, వేదాంత తత్త్వముతంతయు విస్తరముగా దెలియులాగున దేట తెనుగున వ్రాయబడియున్నది.	1—0—0
ఆనందరామాయణము వచనకావ్యము.	1—0—0
జీవేశ్వర సంయోగ రహస్యము.	1—0—0
గురుశిష్యసంవాద - వైద్యచింతామణి.	1—12—0
సుజ్ఞానతత్త్వ పూర్ణోదయంబను బ్రహ్మగీతా రహస్యము.	0—8—0

ఇంకను అనేక సంస్కృతాంధ్ర గ్రంథములు దొరకును. వలయువారు దిగువ విలాసమునకు వ్రాసికొనవలయును.

పమ్మి - త్యాగరాయ శెట్టి,

శ్రీరాజరాజేశ్వరి నికేతన ప్రెస్ ప్రాతచాకలపేట మద్రాస్.



ఓం

శ్రీపరబ్రహ్మణేనమః.

వేదాంత కఠిన పదార్థమంజరి.

ఓ చదువరులారా! ఈ భూమండల మండలంబులో ననేకులకు వేదాంతపు కఠిన పదంబుల కర్థము దెలియకుంనుటచే వేదాంత వేదాంతంబని సకలమైనవారు ననుకొనుటయేగాని దాని నిజార్థం బెఱుంగక నున్నారు. ఇపుడు చూడండి! వేదాంత మనుమాట నందఱు నంటూయుందురుగాని అర్థమేమని యడిగినచో తమకు తెలియదని యుత్తరువు జెప్పెదరు. కారణం బేమనంగా నర్థము గ్రహించనందుచేతనుగదా? ఇపుడట్టి క్లేశమును నాశము నిక్షిప్తము సులభముగా వ్రాయబడుచున్నది.

వేదాంతము = శబ్దరహితమైనది, వదతీతి వేదః, యిటువలెనే విద్యాంతం నాదాంతం శబ్దాంతం సిద్ధాంతం యీమొదలగునవి వేదాంతపదమున కర్థమేమనగా. శ్లో॥ న

దృశ్యతి నగచ్ఛతి నపశ్యతి నకాంక్షతి వ్యాప్య వ్యాపక
యోరణ్యం తల్లింగం పరమం ప్రభుః.

ప్రకృతి = ప్రకర్షేణ క్రియతే జగదారంభ మనయేతి ప్రకృతిః॥
అనగా దేనిచే జగత్తు సృష్టింప బడుచుండునో యదే.
ప్రకృతి యనంబడును.

మాయ = యా- మా- సా- మాయ. అనఁగా- యా= ఏది-
మా= లేదో- సా= అ- మాయ= లేనిది- ఉత్తది- సూ
న్యము- గగనము.

ఆత్మ = అతతి- తద్వస్తురూపేణ- వ్యాప్నోతీతి = ఆత్మా- అ
తసాతత్య- గమనే- ఇతిధాతుః॥ అనఁగా నేది సకల వస్తు
వులందు వ్యాపించి తనకు రెండవది లేక సర్వము తానై
యున్నదో యదే యాత్మ యనంబడును.

అనాత్మ = ఆత్మగానిది - అనఁగా దేహేంద్రియ మనోబుద్ధి
చిత్తహంకారములు మొదలగు నవన్నియును స్రక్చం
దన వనితాదులు ఆకాశాది పంచభూతంబులు మొదల
గునవి యనాత్మ యనంబడును. అనఁగా ననాత్మయ
గు మహత్తత్వము మొదలు దేహము వరకుగల సకల
తత్త్వములును అనఁగా దేహేంద్రియాది జగత్తు సర్వ
మును మాయవలన గలిగినవిగాన వీటికి మాయయే
మూల కారణముగా నున్నది. మాయయు ఆమాయ
వలన గలిగిన దేహేంద్రియాది ప్రపంచము సర్వమును

నిర్జల భూమియందలి యెండమావులతో సమానము లైనవి.

ఓంకారము = సకృదుచ్చారణ- మాత్రేణ- ఊర్ధ్వ- మున్నా మయతీతి ఓంకారః.

ప్రణవము = ప్రణామయతి- ఇత్యేతస్మాత్ - ప్రణవః॥ అనఁగా నేది తన్ను ధ్యానించువారిని పరమాత్మయందు జేర్చుచున్నదో యదే ఓంకారమని ప్రణవమనబడును.

అవధూత = ఈపదములో నాలుగక్షరములు [illegible] వి యేవనఁగా (అ- వ- ధూ- త) అందులో అ = నాశ ములేనివాఁడనఁబడును. వ= సకలమైనవారిలో శ్రేష్టుఁ డనఁబడును. ధూ = అభిమాన మనఁగా దేహేంద్రి యంబులే నేననెడిదానికే యభిమాన మనఁబడును. అట్టి యభిమానము విడిచి పెట్టుటయే సంసార త్యాజ్య మనఁబడును. త = తత్త్వమసి యనెడి మహావాక్య లక్ష్యార్థంబగు బ్రహ్మాత్మైక్యజ్ఞాన సాక్షాత్కా రముగలవాఁడనఁబడును. కాఁబట్టి ఈనాలుగక్షరముల రహస్యార్థములను తెలిసి తద్వృత్తుగా నుండువాఁడే య వధూతనఁబడును సుమా?

యోగము = ఉజ్యత ఇతియోగః అనఁగా నైక్యమనియర్థ ము. యోగములెందునిమిత్తము జేయవలెనంటే వంతః కరణశుద్ధిపొందేకొరకు దానివలనే జీవేశ్వరైక్యము. బ్ర

హ్మాబోధకు యోగములు కూడ పనికిరావుసుమా! యోగసిద్ధి బొందిన తరువాతను శ్రవణ మనన నిధిధ్యాసలు చేయవలెను. మొదట నుంచి శ్రవణ మనన నిధిధ్యాసలు పనికిరావు. గనుకనే యాజ్ఞోక్తి యేమనఁగా "భోధోన్య సాధనేభ్యోహి సాక్షాన్మోక్షైక సాధనం" అని చెప్పఁబడియున్నది. యోగసిద్ధియైన వెనుకనే బ్రహ్మోపదేశము పొందవలెనుసుమా? మొదటనుపనయనమైన తరువాత బ్రాహ్మణుఁ డగునేగాని యదిలేనిదే బ్రాహ్మణుఁడు గాఁజాలఁడు. లోకానుభవము జూడుము.

ఉపనయనము = ఉపసమీపేన యతి ప్రాప్నోతి, ఇతి = ఉపనయనమ్. ఏది బ్రహ్మమునందు పొందించునో యదే యుపనయన మనఁబడును. ఇదేత్రినేత్రం. జ్ఞాననేత్రం.

పుత్రుఁడు = త్రాయత ఇతి, పుత్ పాతయతి పుత్రః, పున్నామ్నో నరకా దాత్మానం యస్త్రాయతే సపుత్రః॥ అనఁగా క్రిందికిత్రోయుదాని పుత్రని పేరు. అనేకకోట్ల జన్మములెత్తిన తరువాత పుణ్యభూమియందు సర్వోత్తమమైన మానవజన్మమెత్తి సత్సంగత్వముఁజేసి "అహం బ్రహ్మాస్మి" యని జపించలేక యీప్రపంచము యస్మత్కల్పితంబుగాని నిక్కంబుగాదని నమ్మకకే "పుత్రుఁడని" నామధేయముగాని మోహన భగసంసర్గ జనితంబగు మానవ పుత్రుఁడుగా జన్మించినను బుట్టినవాఁడు

పుత్రుండుగాజాలడు. ఇందుకుప్రమాణం. కం॥ పుత్రో త్సాహము తండ్రికిఁ। బుత్రుండు జన్మించి నపుడు పుట్టదు జనులా। పుత్రుని గనుగొని పొగడఁగఁ బుత్రోత్సాహంబునాడు బొందుర సుమతీ॥ అనఁగా జ్ఞాన పుత్రుండు గలుగవలె. కం॥ కొడుకగాని కొడుకు పుట్టినఁ।కొడుకగామియె కాదుతండ్రి గుణములుఁ జెఱచుఁ। జెఱకుతుద వెన్ను పుట్టినఁ। జెఱకునఁ దీపెల్లఁ జెఱచు సిద్ధముసుమతీ॥ కొందఱు పుత్రు లవిషయమై చాల బాధలు పడుట సర్వ జనానుభవ మయ్యేయున్నది గాని యట్టి పుత్రులవలననే ప్రయో జనములేదని పెద్దలుచెప్పదురు. ఇందుకు శ్రుతి "అపు త్రస్య గతిర్నాస్తి" యని లోకులకు విపరీతార్థము బో ధసేయుదురు. "ఆత్మావై పుత్రనామాసీత్" అనిశ్రుతి కావున యో చదువరులారా! జ్ఞానోదయమే నిజమగు పుత్రుండనఁబడును సుమా?

హంస= హంసయనెడి పదమునందు 'హ' యనెడి యక్షర ముబిందువు 'స' యనెడియక్షరము యీామూడును జేరి యున్నది అందులో 'హ' యనెడియక్షరము బిందువు 'స' యనెడి యీామూడును జేరియున్నది అందులో 'హ' యనగా పరమాత్మయనఁబడును. 'స' యనఁగా జీవుఁ డనఁబడును. 'హస'లనెడి రెండువర్ణంబులమధ్యనుండు

బంధువు పరమాత్మయే జీవాత్మయు, జీవాత్మయే పర
మాత్మయనియు నైక్యమునుబోధించుచున్నది ఇందుకు
ప్రమాణమేమనఁగా (శ్రుతిః— స్వప్రకాశచిదానందం -
స-హంస- ఇతి గీయతే॥) అనుశ్రుతిని స్వప్రకాశమై పరం
జ్యోతియై జ్ఞానానందస్వరూపమై సర్వసాక్షియై వెలుగు
చుండు పరబ్రహ్మమగు యాత్మయే హంస యనఁబడు
ను. ఇట్టి హంసధ్యానమే ధ్యానముగాని తక్కిన వన్ని
~~.....~~ములు సుమా?

అవిద్య = యానవిద్యతేసా, అవిద్య = ఏది లేనిదో యదేయ
విద్యని పేరుసుమా? కాలత్రయమునందును లేనిదే మన
స్సు సకలమైనవి యీ మనస్సునకే చెప్పఁబడుచున్న
ది. మనస్సుకన్న మాయవేరులేదు. మాయకన్న మన
స్సువేరులేదు. దీనికే సంసారమని చెప్పుదురు. "చిత్తే
చలతి సంసారః" అనిశ్రుతిగలదు. సంసార మనఁగ సక
లమునకు సారమైనదేది? అనఁగా మనస్సుకంటె నధి
కమైన దేదియులేదు. సకల తిప్పలును యీ మనస్సు
నకే ఇట్టి మనస్సు సంకల్పవికల్పములు గలది. వాటి
పేరే జాగ్రత్స్వప్నసుషుప్తులు లేక స్వప్నసుషుప్తులు వాటిపేరే
సవికల్పనిర్వికల్పసమాధులు, సమ+ఆది=సమాధి. అనఁ
గా. నాదియనఁగా బ్రహ్మమును తెలుసు. సమః ఒక్క
టేయని భావము. శ్రుతి = సమాధి నమతావస్థ జీవాత్మ

పరమాత్మనోః॥ విద్య యవిద్యలు సంకల్ప వికల్పము లు, జననమరణములు, మానాభిమానములు మొదల గు ద్వంద్వగుణంబులన్నియు మనోధర్మములు సుమా? కాఁబట్టి మామనోజయమును పొందవలెను సుమా?

భ్రాంతి = దేహము నేననెడిది యేదిగలదో యదియే భ్రాంతి తానుగాని తా ననుకొనుటయే భ్రాంతి సుమా? జల ములేనిచోఁ జలమున్నదని దలంచుటయే ఎండమావులు మరుమరీచికవములు ఉ[illegible] తాను జ్ఞాని [illegible]యే. రజ్జు సర్పభ్రాంతి స్థాణు పురుషభ్రాంతి దేహము లేనిది ఉన్నదనుకుంటె దేహ భ్రాంతి జీవ భ్రాంతి తెలివి భ్రాంతి "భ్రమమూల మిదం జగత్తు" అను శ్రుతిగల దు. ప్రపంచమే లేనివి ఉన్న దనేదేభ్రాంతి, జాయతే గచ్ఛతీతి జగతుజగ తనగా దేహముసుమా దేహములే నిదనుటకు నిదర్శనము వ్రాయబడుచున్నది జాగ్రత్స్వ ప్నంబులలో స్థూలసూక్ష్మ భోగప్రదంబుగల కర్మలుం డును గాన దేహముండును. సుషుప్తిలో స్థూలసూక్ష్మ భోగప్రదంబులగు కర్మలు లేవుగాని దేహములేదు. కావున దేహము మిద్యయే మరియు నిద్రావస్థయందు ఆ యీశ్వరసాక్షి యగు యాత్మయే నామరూపరహి తుఁడుగా నున్నాఁడు అయితే నీశ్వరుండు నిద్రావస్థగా జాలడు. అనాపముగురించి సుమా? ఈ యవస్థయే

బీజము యీ బీజము జ్ఞానాగ్నిలో దహించఁ బడవలె లేని వో చిగుర్చును సుమా? శ్లో॥ అగ్నిదగ్ధం యథా బీజం శాఖా పల్లవవర్జితం। జ్ఞానదగ్ధం తథాయోగీ పున ర్జన్మనవిద్యతే॥ అగ్నిలో మాడ్చివేయబడిన వి త్తనము తిరుగా మొలవనట్లు యోగియైనవాఁడు జ్ఞానాగ్నిలో తన కర్మలన్నియు దహింపజేయును. అట్టివాఁడు మరలఁ జన్మమునకు రాజాలఁడు సుమా? మరియును భగవద్గీతా ప్రమాణమునఁగా "జ్ఞానాగ్ని సర్వకర్మాణి భస్మసా త్కురుతేర్జున॥ నహిజ్ఞానేన సదృశం పవిత్ర మిహవిద్య తే" అనిగలదు. "సత్యజ్ఞాన మనంతం బ్రహ్మ" జ్ఞానా దేవతు కైవల్యం, "ఋతే జ్ఞానాన్న ముక్తిః జ్ఞానంవినా మోక్షోన సిధ్యతి" స్మృతి "తపసా కల్మషం హన్తి విద్యయాఽమృతమశ్నుతే."

తాపత్రయములు= తపింపజేయునవి మూఁడుగలవు ఆధ్యాత్మకు ఆధిభౌతికము, ఆధిదైవికము, ఆధ్యాత్మమనగా దేహమునకురోగము సంభవించినయెడల దుఃఖించుట. అధిభౌతిక మనఁగా నెక్కడయినను పడుకొనినయెడల పాము, తేలు, జెఱ్ఱి మొదలగు విషజంతువుల భయము, అధిదైవికమనఁగా పిడుగు మొదలగునవి యకస్మాత్తుగా సంభవించుట నేమోయనిదిగులుబడుట, ఈమూఁటిని గలిసి తాపత్రయములనబడును. ఇవిదహించుచుండును.

త్రిపుటి = కర్త, కర్మక్రియలు, జ్ఞాతృ, జ్ఞాన, జ్ఞేయములు, భోక్తృ, భోగ, భోగ్యములు, బ్రహ్మవిష్ణుమహేశ్వర అకార ఉకార మకారములు యిాడ పింగళ సుషుమ్నములు జాగ్రత్స్వప్న సుషుప్తులు ఉపనిషద్భాష్యము, గీతాభాష్యము,సూత్రభాష్యము భ్రూమధ్య కంఠము హృదయము భూతభవిష్యద్వర్తమానములుమొదలగునవి త్రిపుటి యనఁబడును. వీటినన్నిటికి నంతర త్రిపుటి సత్తు + చిత్తు + ఆనందము = సచ్చిదానందము.

షట్కోశములు = తోలు, మాంసము, రక్తము, ఎముకలు, నరములు, మజ్జ యీయారును షట్కోశములనఁబడును.

అరిషడ్వర్గములు= కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యములు ఆరుగురు దొంగలు.

పంచకోశములు = అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయ ఆనందమయములు కోశ మనఁగా సంచి. చింతపొట్టయును చింతపండును రెండును కలిసియుండు నట్లు యాత్మయును పంచకోశములును నన్యోన్యమయి త్రిగలదు అధ్యాసమున్నది గాన యవశ్యముగా పంచకోశ వ్యతిరిక్తజ్ఞానముండవలయును యిాజ్ఞానము లేని యడల బ్రహ్మవిద్యకు పనికిరాదు.

షడ్వికారములు = తల్లిగర్భంబున శిశురూపంబుగా తో

చుట, తల్లిగర్భంబు నంపుంచి భూమిమీదపడు పడుట, పెరుగుట, ముసలితనము పొందుట, నానాటికి చిక్కి పోవుట, రూపములేక బొత్తిగా నశించిపోవుట, ఇవియన్నియు నీ స్థూలదేహ సంబంధమైనవే సుమా?.

షడూర్మలు = ఆకలి, దాహము, శోకము, మోహము, ముసలితనము, మరణము.

షడ్భ్రమలు = కులము, గోత్రము, జాతి, వర్ణము, ఆశ్రమము, ..., దేహము జననమరణములుగలది ఆకలి దాహములు, ప్రాణధర్మములు, శోకమోహములు, మనోధర్మములు.

వ్యష్టి = ఒక్కటి వేరు.

సమిష్టి = వేరుగానిది కలిసియుండడము.

వాసనత్రయములు లోకవాసన, దేహవాసన, శాస్త్రవాసన అని మూడువిధములు. అందు లోకవాసన యనంగా కాశీ, గయ, ప్రయాగ, తీర్థయాత్రలుకు వెళ్లుట. దేహవాసనయనంగా దేహేంద్రియాదులే తాననుకొనుట, అనంగా లోకసంబంధమువలన యభ్యాసమగుటచే జడములైన యీదేహేంద్రియాదులే తానైన శుద్ధ సచ్చిదానందమని తలంచుటయే. శాస్త్రవాసన యనగా శాస్త్రమునే చదువుట వలన శాస్త్రపిచ్చెత్తి మాదేవుడు గొప్పవాడనిన్ని, మీదేవుడు చిన్నవాడనిన్ని, పోట్లాడు

చుంచుట అందుకే. శ్లో॥ శాస్త్ర జ్ఞానం బహుక్లేశం బుద్ధేశ్చలనకారం । ఉపదేశా దరేర్బుధ్వా రమాతా సర్వకర్మసు॥ అనఁగా శాస్త్రములు చదువుట వలన బహు క్లేశములు గలుగును. కావున సద్గురుని వలన నుపదేశము పొందవలయును. ఉప = సమీపమున, దేశము = చోటు అనఁగా మనస్సునకు సమీపముగా నున్న యాత్మయందు వర్తింపజేయుటయే ఉపదేశము సంబంధము గాని తక్కినవిగాజాలవుసుమా? ఈషణాత్రయములు లేనివాఁడే ముక్తుఁడని వేదాంతసిద్ధాంతము.

ఈషణాత్రయములు = దారేషణ, పుత్రేషణ, ధనేషణములని మూఁడువిధములు. అందు దారేషణ యనఁగా భార్యాయందు ప్రేమ, పుత్రేషణ యనఁగా పుత్రుల యందలి ప్రేమ, ధనేషణయనఁగా ధనమునందలి ప్రేమ, యీ మూఁడు లేనివాఁడే ముక్తుఁడు.

పురుషార్థములు = ధర్మము, అర్థము, కామము, మోక్షమని నాలుగు. అందులో మోక్షము పరమపురుషార్థము, ఇదే సకల వేదశాస్త్రపురాణేతిహాసములయందు సారమైనది. ఇంతకన్న మరిలేదుసుమా? ఇదే యందరికిని కావలసినది. అన్నిటికంటె హెచ్చైనదే కావలసి యుండును. తక్కువైనవి నిమిత్తముండదుగా వీటి యర్థము తెలియకుండ లోకులకు "చిలుక పలుకులవలె

పలుకుచుందురు. వాటి నిజార్థ మేమనఁగా నుపనిషత్తు లనెడి వేదాంతశాస్త్రము సద్గురుస్వామి సన్నిధానమందు నేర్చుకొనుచుంచుట, అర్థమనగా రహస్యమైనది సంప్రాప్తమగుట, రహస్య మనున దేది? అనఁగా నతిరహస్యమైన హాళిజన్మకథనము" లేక "యతిరహస్యము బట్టబయలు" యింతకన్న రహస్యమేమున్నది? గనుక నింతకన్న మరిలేదు. కామ మనఁగా బ్రహ్మ విద్యాస్వరూపియగు శ్రీ ముక్తికాంతా సమాగమము. మోక్ష మనఁగా నిర్వికల్ప సమాధి. అనఁగా సముద్రములో ప్రతిబింబ సూర్యునకును, తటాకమందు ప్రతిబింబ సూర్యునకును, ముంతలో ప్రతిబింబసూర్యునకు నే ముఖ్య సూర్యునియం దైక్యము సహజమై యుంచునో దానికిని సగుణ స్వరూపులగు బ్రహ్మ విష్ణు మహేశ్వరులగు త్రిమూర్తులకు నే నిర్గుణ పరబ్రహ్మమునందేకత్వ సహజమై యున్నదో మానవులకు నక్కడనైయైక్యము సహజమయి యున్నదని గ్రహించేదానికి నిర్వికల్ప సమాధి. ఇందు కనుభవమెట్లనఁగా జాగ్రత్స్వప్నసుషుప్తులలో నీ మనస్సే సంకల్ప వికల్ప సమాధులగుచుండును. సహజముగానే జరుగుచున్నది. గనుక సహజామనస్క నిర్వికల్ప సమాధని పేరు. నిత్యము సవికల్ప నిర్వికల్పసమాధులు జరుగుచునే యున్నవి. సంకల్పవికల్పములు లేనిది పర

బ్రహ్మము సుమా? శ్లో॥ సాకారంచ నిరాకారం నిర్గుణంచ గుణాత్మకం। తత్త్వం తత్పరమం బ్రహ్మ ఇతి వేదాంతడిండిమః॥ అని దక్షిణామూర్తిస్వాములవారి యనుభవముగలదు శ్రుతి; కార్యోపాధి గతో జీవ కారణోపాధి యాశ్వరః। కార్యకారణవిముక్తో పూర్ణబోధో విశిష్యతే॥ శ్లో॥ అవిద్యోపాధికో జీవో మాయోపాధి యీశ్వరః। మాయావిద్యా గుణాతీత ఇతి వేదాంత డిండిమః॥ కావున పరమపురుషార్థమైన మోక్షమునే కోరినవాఁడు జనన మరణ రహితమైన యమృతస్థాన మందు వసించియుండును.

అధిష్ఠానము = అన్నిటికంటె హెచ్చైనది పెద్దది. ఎట్లనఁగా మన దేహమం దధిష్ఠాన మెద్దనఁగా తెలివని సారాంశము తేలినది.

సాక్షాత్కారము = జ్ఞాన నేత్రములచేత పరబ్రహ్మమును దర్శించుట లేక చూచుట. అందుచే యాత్మ సాక్షాత్కారమనిన్ని, బ్రహ్మ సాక్షాత్కారమనిన్ని, గ్రంథంబులం దనఁబడుచున్నది.

త్యాగము = విడిచిపెట్టుట "నేతి నేతి" అనఁగా నా ఇతి నా ఇతి॥ అనఁగా ఇదిగాదు ఇదిగాదని అనుకొనుట. యింద్రియమాత్రముచేత ననుభవమగునా ఇది శాస్త్రజన్యజ్ఞాన మనఁబడును గాని యనుభవ జన్యజ్ఞానము కాఁజాలదు.

నిష్కామ్యము = కోరికలేకుండాచేయుట. అనగా సత్కార్యములు చేయుటవలన తనకు స్వర్గము గలుగుననే సంతోషముచేత సత్కార్యములు సల్పుటయును దుష్కార్యములుచేయుటచే నరకము సంభవించుననే దుఃఖముచేతను దుష్కార్యము జేయజాలరు. అటు సుఖదుఃఖములనెడి ద్వంద్వములు రహితమైనదే "నిష్కామ్యము."

పంచమలములు = ఆణవ, కార్మిక, మాయేయ, కాయేయ, తిరోధానములు అందులో ముఖ్యమయిన తిరోధాన మలమనగా నఖండ సచ్చిదానంద పరబ్రహ్మమునందసత్య బుద్ధి పుట్టించి తన కన్యమగు మంత్రములు, జపములు, యుపాసనలు, యోగములు మొదలగునవి చేయుంచేదే తిరోధాన మల మనఁబడును. దీనిని జయించుట దుర్లభము. ఇదే బీజము. యిదే బ్రహ్మ మిథ్య జగత్తు సత్యమనిపించేది సుమా? సద్గురు కటాక్షము చేత దీనిని జయించవలెనుగాని, గ్రంథములవల్లను స్వంతయుక్తులవల్లను జయించ శక్యముగాజాలదు.

చతుష్పాదములు = జాగ్రత, స్వప్నము, సుషుప్తి, తురీయములు. భ్రూమధ్యము, కంఠము, హృదయము, నాభి. అకార, ఉకార, మకార, అర్ధమాత్రలు. వీటిపేర్లే చతుష్పాదము లనఁబడును సుమా?

పంచదైవతములు = బ్రహ్మ విష్ణు మహేశ్వర ఈశ్వర సదాశివులు. భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశములు. జాగ్రత్స్వప్న సుషుప్తి తురీయ తురీయాతీతములు. తెలుపు, ఎఱుపు, నలుపు, పసుపు, ఆకుపచ్చ, పంచరంగులు. పంచలోహములనగా బంగారము, వెండి, ఇనుము, ఇత్తడి, రాగి యివి పంచలోహము లనఁబడును. పంచవాయువులు యింకా మొదలయినవి.

ఓంకారము = అకార ఉకార మకార అర్థమాత్రలు నాలుగును కలిసి ఓంకార మనఁబడును. జాగ్రత, స్వప్నము, సుషుప్తి, తురీయములు. స్థూల సూక్ష్మ కారణ మహాకారణములు. విశ్వుఁడు, తేజసుఁడు, అవ్యాకృతుఁడు, హిరణ్యగర్భుఁడని నలుగురవస్థావాసు లనఁబడును. ఓంకారమున కర్థమేమనఁగా దేనిని ధ్యానించితే పరబ్రహ్మమందు చేర్చునో యదే ఓంకార ప్రణవ మనఁబడును. దేనిని ధ్యానించవలెను? మనస్సును మనస్సునే ధ్యానించవలె.— అనఁగా శుద్ధమైన మనస్సు సుమాశ! మనస్సున కర్థమేమనఁగా ప్రపంచమును ప్రపంచమందు వస్తువులనున్న పరబ్రహ్మమునున్న కొంత గుణముంచుటచే మనస్సని పేరువచ్చినది సుమాశ! మనస్సే నారదుఁడు. యితఁడే స్థూల సూక్ష్మకారణములనేకి త్రిలోకములందు సంచరించిన వాఁడుగాన త్రిలోక సం

చారనంబడును. ముఖ్యముగా మనోజ్ఞమే కావలయు— సర్వమును మనస్సే. బంధమునకును మోక్షమునకును మనస్సే కారణము. ఇదే చుంచాపిల్లి, యిదే రాయభారి సుమా? అనంగా మధ్యవర్తి. (Mediator .)

అవ్యక్తము = నానాజగన్నిర్మాణ సామర్థ్య బుద్ధిరూపముచేత భాసమానమగు బ్రహ్మశక్తియైన ప్రకృతియే సుమా? అనంగా మనస్సే సుమా? మరి యేదియునేం గాదు.

ఉపనిషత్తు = ఉప - సమీపే - నిషీదత్యస్మిన్నిత్యుపనిషత్ = బ్రహ్మము. సర్వమునకు సమీపమున నుండునది గాన యుపనిషత్తనంబడును.

ఆనందత్రయము = విషయానందము, విద్యానందము, బ్రహ్మానందములని మూడు విధములు. అందు విషయానందమనంగా నింద్రియములచేతను పొందబడేది. విద్యానందమనంగా మనస్సువలన పొందఁబడేది. బ్రహ్మానందమనంగా మనస్సులేకుండ పొందఁబడేది. (బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం ద్వంద్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాదిలక్ష్యమేకం నిత్యం విమలమచలం సర్వధీసాక్షిభూతం భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తం నమామి॥) మనస్సులేకుండగ పొందబడే బ్రహ్మానంద మెట్లుండునన్నగా, మనకు పుట్టుక ముందు పుట్టినపుడు పోయినప్పుడు నుండేదేదియో

స్వతసిద్ధముగా నుండే దేదియో ఆదిమధ్యాంతములేని దేదియో యదియే బ్రహ్మము. అట్టి జననమరణ రహితమైన యమృతస్థానమును గ్రహించుటయే బ్రహ్మానంద మనఁబడును. ఇంతకన్న హాయి యెక్కడైనను గలదా? జన్మరహితము మిక్కిలి హాయిగా నుండును. హాయిగా నుండుటయే బ్రహ్మానందముసుమా? సుషుప్తి సుఖముగానే హాయియు నుండును. ఒక వస్తువును మరచిపోతే నెట్లుండునో యట్టిదే హాయి అనుభవించియే తీరవలయును గాని వచించరానిది. వడివడిగా రెంటికి వచ్చితే నా రెంటికి శుభ్రముగా జాడించి వెళ్లినచో యెంత హాయిగా నుండునో యంత హాయిగా నుండును. మరియొకటి చూడు. అట్టే దూలవేసినపుడు గోఁగితే నెంతసుఖముగా నుండునో యంత బ్రహ్మానందము నుండును. యింకా వినుము స్త్రీసుఖము పొందినపుడెంత యానందముగా నుండునో యంత హాయిగా నుండును. ఉపమాన నిమిత్తము వ్రాయఁబడినదిగాని యీడే బ్రహ్మానందసుఖము కాజాలదు సుమా? ఉదాహరణముగా వ్రాయఁబడినది. స్త్రీసుఖము తృప్తియేగాని తృప్తి లేదు సుమా?

జాగ్రత్స్వప్నసుషుప్తులు: జాగ్రత యనఁగా తినుట, మాట్లాడుట, నడచుచుండుటలో జాగ్రత్తనఁబడును. నిద్రయనఁగా కారణదే

హాయగు యజ్ఞానావస్థయందు మనస్సులగ్నమైయుండు టయేసుషుప్తిలేక నిద్రయనఁబడును. (నిశ్శేషం ద్రావ ఇతి నాశయతీతి నిద్రః) యని వ్యుత్పత్తి యికనర్థమేమ నఁగా నిద్రావస్థయందు మరణించినవానివలెనే పండ్లు దగ్గరపడి నాలుక లోపలికి నీడ్చికొనిపోవును. మరియు నాలుకయెండిపోయి బిడబిడగా నుండును. నాలుకనిం దను తడియింకిపోవుటచేతనే నాలుకయెండిపోయి కొం చెము నిద్రపోవగానే దాహము తీరగెదరు. ఇది సర్వ జనానుభవమైయున్నది. నిద్రయే యకాలమృత్యువ నఁబడును. నిద్రదాటినవాఁడే నిర్మలయోగి నిద్రయందు స్థూలసూక్ష్మ భోగప్రదంబులనుభవించే తెలివి లేనం దున కర్మలులేవుగాన దేహముమిథ్యయేసుమా! జాగ్ర స్వప్నంబులలో స్థూలసూక్ష్మ భోగప్రదంబు లనుభవిం చే తెలివి యుండును గాన, కర్మలుండుటచే దేహము గూడ నుండును. మొదటి రెండవస్థయందు కర్మలుం డుటచే దేహముండును. మూడవ యవస్థలో కర్మలేవి యున్న లేవుగాన దేహములేదు. ఈ కారణమువల్లనే దేహము మిథ్య యనుటకు నిదర్శనము ఈ నిద్రావస్థ యందే దేహంలేదని రజ్జుసర్పన్యాయముగా నున్న దిగదా, యికను నిజముగా స్వకర్మసూత్రముతో పొంద సూత్రము తెగిన తరువాత మరీమరీ దేహము లేనే లేదు

సుమా? ప్రస్తుత కాలమందున్నట్లు భ్రాంతిచేత నట్లు గనఁబడుచుండును గాని, సత్యముగా లేనేలేదుసుమా? ఇకను స్వప్న మనఁగా జాగ్రత్తలో జూచినవి వినినవి యనుభవించినవన్నియు నొక్క మనస్సుచేతనే కల్పింప బడుచుండుటయే స్వప్నము. ఇది పిల్ల, జాగ్రత్త తల్లి, తల్లి పిల్లకు భేదములేదుగా స్వప్నసుషుప్తులే జననమరణములని వేమనగారి స్వానుభవమైయున్నది. యింత కన్న మరిలేదు.

ప్రస్థానత్రయములు = అంతర ప్రస్థానత్రయములు, బాహ్య ప్రస్థానత్రయములని రెండువిధములు. అందు బాహ్యమనఁగా నుపనిషద్భాష్యము, గీతాభాష్యము, సూత్రభాష్యములని మూఁడుతెరఁగులుఁగలవు. అంతరప్రస్థానత్రయము లెవనఁగా జాగ్రత్స్వప్నసుషుప్తులే యంతర ప్రస్థానత్రయములు. అందుకే "ప్రస్థానత్రయ వేద్యాడవస్థాత్రయ సాక్షి" యని సీతారామాంజనేయములోఁగలదు. ఈ ప్రస్థానత్రయములు దాటినవాఁడే పునర్జన్మము లేనివాఁడని శ్రుతి ప్రమాణము గలదు, శ్రుతి శబ్దమున కర్థమేమనఁగా వినుటయని అనఁగా తన్ను తా తెలిసిన పెద్దలచే విన్నదానికే శ్రుతియనిపేరు. దానిని జ్ఞాపక ముంచుకొనుటయే స్మృతియనఁబడును. ఇవే ప్రస్థానత్రయములు. వీటికి సాక్షిగానుండునదే యాత్మ

యనఁబడును. సాక్షి యనఁగా నవస్థాత్రయములలో నే మగుచుండునో దానిని గ్రహించినవాఁడే యవస్థాత్రయసాక్షి సుమా? సాక్షి యనఁగా నాల్గవయవస్థయగు తురీయమునను, మూఁడవస్థలలోనున్న యేమి జరుగుచుండునో దానిని దెలిసినవాఁడే యవస్థాత్రయసాక్షి యనఁబడును.

పరమాత్మ = బృహిన్ బ్రిహ్మ వృద్ధౌ బృహత్వార్థాత్ అర్థాను గమాత్ దేశతః కాలతః వస్తుతః అపరిచ్ఛిన్నం యద్వస్తు తద్బ్రహ్మేతి భాష్యం॥ అనఁగా నొక దేశమందున్నది, యొక దేశమందు లేనిది, ఒక కాలమందున్నది, యొక కాలమందు లేనిది, ఒకవస్తువునందున్నది, యొకవస్తువునందు లేని దనియును, చెప్పబడక నేది సర్వదేశ సర్వకాల సర్వ వస్తువులందున్ను, పరిపూర్ణముగా వ్యాపించి, తనకు రెండవదిలేక సర్వము తానుతానై యున్నదో, యదే పరమాత్మయనఁబడును. అనఁగా నిమూలము లేని దేహము పుట్టకమునుపును పుట్టిన తరువాతను పోయిన వెనుకను కాలత్రయా బాధ్యముగా నేది స్వతస్సిద్ధముగానున్నదో యదే పరమాత్మయనఁబడును. ఇందును నిదర్శన మెట్లనగ ఒక ఖాళీ స్థానమందొక ఇల్లుకట్టించి సమ్మెతల నింటిలోనిజాగా నే యాకాశమువచ్చినది అందువేత నింటిలోని ఖాళీ చోటికి పరిచ్ఛిన్నాత్మయనఁబడు

ను. ఆవరణములేని ఖాళీమైదానముచోటికి పరమాత్మ యని పేరు. అందుచేతను ప్రత్యగాత్మపరమాత్మలకుమైక్యము సహజముగానే నిత్యమగుచుండును. ఇట్లు ప్రత్యగాత్మపరమాత్మలకైక్యానుసంధానమునకే యోగమనిన్ని, యద్వైతమనిన్ని, బ్రహ్మజ్ఞానమనిన్ని, విదేహకైవల్యమనిన్ని, మొదలగునవి చెప్పఁబడును. మరియును జీవుని వాచ్యార్థమునువిడిచి, లక్ష్యార్థమగు ప్రత్యగాత్మయును, ఈశ్వర వాచ్యార్థమును విడిచిపెట్టి లక్ష్యార్థమగుపరమాత్మయు నిదియే యదియునని యదియే యిదియునని సహజామనస్క రాజయోగ నిర్వాసనా మౌన నిష్టానుభవసీయమే సహజాద్వైత రాజయోగ సమాధి. ఇంతకన్న మఱియులేదు సుమా.

కుండలి = పాముని యర్థము. అనఁగా మనస్సు.

మండలత్రయము= సూర్య, చంద్ర, యగ్ని మండలములు. యిూడ పింగళ సుషుమ్నములు. యితి త్రిస్థానములలో జూడుము.

మోక్షము = ముచిలే మోక్షణే అనఁగా విడుపు, అనఁగా నిత్యానిత్య వస్తువివేకము చేయుటవలన బ్రహ్మము నిత్యమనియు, శరీరాది ప్రపంచము సర్వమనిత్యమనియును, దుఃఖస్వరూపమైనదియును తెలిసి స్రక్చందన వనితాది సకలవిషయములను, యిదినాది యిధినాదని

యభిమానమువిడిచి పెట్టిసంకల్పవికల్పములనునాశముఁ జేసి నిర్వాసనా మాౘనిష్ఠయనెడి బ్రిహ్మాయందుంఘట యోమోక్షమనఁబడును. ప్రిత్యగాత్మయే పరమాత్మ యనియును, పరమాత్మయే ప్రిత్యగాత్మయనియు నై క్యానుసంధానముచేయుట యే యుపరతి సుఖమనఁబడు ను. తానేపరమాత్మయని దృఢముగానుండుటయే స్వను రతియనఁబడును. ఆత్మానుసంధానమే రతి యనఁబడు. ...యుపరతి, సమరతుల మార్గము తెలియఁగ వలెనుమా? ఉపరతి సుఖమేసుఖము. ఇదే యమృతపా నము. ప్రకృతియనెడి స్త్రీ. పరమాత్మయనెడి పురు షుఁడు, ఉపరతి సుఖమే బ్రహ్మానందం పరమసుఖదం॥ చ॥ భోగములలోని యోని భోగంబె సారంబు। రతుల లోపల నుపరతియెసుఖము। అమృతముల కెల్ల నధరా మృతమె మేలు। వీను తెలియఁగు నారలే జ్ఞానులౌయనఁ యోని యనఁగా శ్లో॥ మయ్యేవ సకలం జాత మయి సర్వం ప్రతిష్ఠితం। మయి సర్వం లయం యాంతి తద్బ్రి హ్మాద్వయ మస్మ్యహం॥ అను రీతిని సకలము ప్రకృతి యోనిలోనుండి పుట్టుచున్నవి. కావున ప్రకృతియనెడి మహాయోని యీ సచరాచర బ్రహ్మాండము యావత్తు నెందులోనుండి వచ్చుచు పోవుచున్నదో యదే మహా యోని యనఁబడును.

అష్టప్రకృతులు = పృథివి, దేహమే భూమి. ఉదకము= రక్తమే నీళ్లు, తేజస్సు = జఠరాగ్నియే తేజస్సు, వాయువు = ఉచ్ఛ్వాసనిశ్వాస ప్రవాహము, ఆకాశము= దేహమందు నిండియున్నది, సూర్యుఁడు = బుద్ధి, చంద్రుఁడు = మనస్సు, అగ్ని = అహంకారము.

సప్తవ్యసనములు = తనువ్యసనము = దేహము పోషణయందు యతివ్యసనము కలిగియుండుట:—పానవ్యసన మనఁగా మద్యపానమునందు యాసక్తిగలిగియుండుట, క్రీడావ్యసనమనఁగా జూదములు మొదలైన క్రీడలయందాసక్తి, వాగ్వ్యసనమనఁగా నతిమాటలు చెప్పుటయందు యాసక్తిగలిగియుండుట, కామ్య వ్యసనమనగా జూదకర్మయందును యసంభవ కార్యములయందు నాసక్తి గలిగి యుండుట, కర్మవ్యసనమనఁగా మోక్షసంబంధమైన పుణ్యపాప రూపకమయిన కర్మలయందుద్యుక్తుఁడై యుండుట, ఉత్సాహ వ్యసనమనఁగా నిజము దెలియక అతి యుత్సాహము పడుటయందు కోరిక గలిగి యుండుట.

అనుబంధ చతుష్టయము = అధికారి, విషయము, ప్రయోజనము, సంబంధము.

సాధన చతుష్టయము = నిత్యానిత్య వస్తువివేకము, ఇహాముత్రార్థ ఫలభోగ విరాగము, షట్సైశ్వర్యసంపత్తి,

ముముక్షుత్వము, యీ నాలుగును సాధన చతుష్టయ సంపత్తి యనఁబడును. అందులో మొదటిదే నిత్యానిత్యవస్తు వివేకమే గురుని వద్దను చక్కఁగా నభ్యసింపవలెను సుమా? యీ నాలుగు గలవాఁడే బ్రహ్మవిద్యకధికారిగాని తక్కినవాఁ డెంతేప్రజ్ఞగలవాఁడైనను పనికిరాడు. ఉపనయనముగానిదే బ్రాహ్మణుఁడు గానట్లు అనఁగా నాత్మానుభవము గలవాఁడే బ్రహ్మవిద్యకధికారి సుమా? సూత్రభాష్యములో నట్లు వ్రాయబడియున్నది.

సంధ్యావందనము = శ్రుతి;— సంధా జీవాత్మ పరమాత్మనోరైక్యం ఇతి సంధ్యాః॥ అనఁగా జీవాత్మ పరమాత్మల ఐక్యానుసంధానమే సంధి ఆసంధికే వందనము. భ్రూమధ్యస్థానమందు త్రివేణీసంగమక్కడను మూఁడు నదులుకలియు సంధయే యది దానియందే దృష్టియుంచుటయే వందనమనఁబడును. రెండు కనుబొమలున్ను నాసికాంతమున్ను సంధించు చోటు భ్రూమధ్య మనఁబడును. ఆ సంధిని ప్రతిదిన మెవ్వరు ధ్యానించుచు దానియందు దృష్టినిలిపి మనోలయము చేయుచున్నారో నిజమయిన సంధ్యావందనము తెలిసిన జ్ఞాన బ్రాహ్మణులు అరుణోదయమున నీటి కాకివలె నీటిలో స్నానముచేసి ముక్కుమూసుకొని మంత్రములు గొణుగుచు

సూర్యునింజూచి యర్ఘ్యంబువిడుచువారు కర్మసంధ్యా వందనముచేయు కర్మబ్రాహ్మణులు పై చెప్పిన హంస సూత్రమే సత్యమైన బ్రహ్మసూత్రము యిట్లు జాబాలోపనిషత్తు చెప్పుచున్నది.

దీక్షాత్రయము = 1 బాహ్యదీక్ష, 2 అంతరదీక్ష, 3 పూర్ణ దీక్షలని మూఁడువిధములు. అందు బాహ్యదీక్షయనఁగా వ్యవహారకాలమందు కనపడెడి ప్రపంచము యావత్తు యాత్మయని నిశ్చయించి సంచరించేది. అంతర దీక్ష యనఁగా నంతఃకరణ చతుష్టయముచేత వచ్చే వృత్తులే వృత్తు నేకముఖముఁ జేసి సర్వము నాత్మ నిమిత్తమే ప్రపంచభాగమంతయు నవుచున్నదని గ్రహించుట. పూర్ణ దీక్షయనఁగా వ్యవహారిక పారమార్థికములయందు చేయ బడే వృత్తులు యావత్తు నశించక తగినట్లు చేయుచున్న ప్పటికిని సర్వము నఖండబ్రహ్మమని నిశ్చయించి భావము పొందియుండేవి.

ఆరూఢముద్రోల్లాసము = 1 శాంభవి యనఁగా జాగ్రదవస్థ యందు జరిగేది. 2 ఖేచరి యనఁగా స్వప్నమందు జరిగేది. 3 మానస మనగా సుషుప్తి(నిద్ర)యందుజరిగేది. 4 జ్ఞానము తురీయమందు జరిగేది. 5 జ్ఞానాంతరము= తురీయాతీతమందు జరిగేది.

మానవస్థితరత్న చతుష్టయము = 1 విజ్ఞాన మనగా విశేషము తెలిసేది. 2 సుజ్ఞాన మనఁగా మోగజ్ఞానము. 3 ప్రజ్ఞానమనఁగా నాత్మయందైక్యము కాతగిన జ్ఞానము. 4 స్థితప్రజ్ఞత = అఖండానుభవమందు యతి నిష్ఠ గలిగియుండేది.

భక్తిత్రయములు = 1 బాహ్యభక్తి, 2 అనన్యభక్తి, 3 ఏకాంతభక్తి యని మూడువిధములు. అందు బాహ్యభక్తి యనఁగా సదా బాహ్యేంద్రియ విషయములచే తను శిష్యుఁడు యతిప్రేమతోటి గురువును పూజించుట. 2 అనన్యభక్తి యనఁగా సదా యంతరింద్రియ విషయములచేతను శిష్యుఁడు అతిప్రేమచేత గురువును అంతరమందు మననము చేయునది. 3 ఏకాంత భక్తి యనఁగా సదా పదునాలుగు భువనములు (పదునాలుగింద్రియములు) అంతరమున గురునని నిశ్చయించుట.

మునిచతుష్టయము = బ్రహ్మవిదుఁడు, బ్రహ్మవిదారుఁడు, బ్రహ్మవిద్వరుఁడు, బ్రహ్మవిద్వరిష్ఠుఁడు అని నలుగురు బ్రహ్మజ్ఞానులు గల్గరు. అందు మొదటివాఁడు యాత్మానుసంధానము చేయుచు నుండును. రెండవవాఁడు యాత్మానుభవముపొంది యుండును. మూడవవాఁడు తురీయాతీతమందుండును. నాలుగవవాఁడు తురీయ తురీయాతీతముల రెంటికిని మీరినదానియందుండువాఁడు భగవ

ద్గీతాలోనుగూడ వ్రాయఁబడి యున్నది. (శ్లో॥ చతుర్విధా భజంతేమాం జనాఃసుకృతినోర్జున। ఆర్తోజిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీచభరతర్షభ॥) అఁగా నీనలుగురే సుమా? వీరందరికిని ముక్తి యొక్కటేసుమా? స్థితులు వేరువేరుగానుండును. జాగ్రత్స్వప్నసుషుప్తి తురీయ తురీయాతీతములని యైదవస్థలు.

ప్రళయములు రెండు = నిత్య ప్రళయ మనఁగా సుషుప్తియే సుమా మహాప్రళయమనఁగా తురీయము అజ్ఞాననాశనమే (తురీయము) మహాప్రళయము.

చతుర్విధపురుషలక్షణము= 1 అధముఁడు 2 మధ్యముఁడు 3 ఉత్తముఁడు 4 ఉత్తమోత్తముఁడని నాలుగువిధములు. అందులోనధముఁడనఁగా నింద్రియవిషయములయందు నతిలోలుఁడై నిరంతరము సంచరించేవాఁడు మధ్యముఁడనఁగా జ్ఞానహీనముచేత నరికట్టిన కర్మేంద్రియములనుమాత్రము నరికట్టినవాఁడు ఉత్తముఁడనఁగా జ్ఞానముచేత జ్ఞానేంద్రియవిషయముల నరికట్టినవాఁడు ఉత్తమోత్తముఁడనఁగా సర్వేంద్రియములను బ్రహ్మమునందైక్యము జేసుకొని పూర్ణసమాధి నిష్ఠుఁడై నవాఁడు.

బింబప్రతిబింబము = బింబమనఁగా మూలప్రకృతి యనఁబడును. ప్రతిబింబమనగా చైతన్యమైన శుద్ధప్రకృతి ప్రతి

బింబాంత బింబమనఁగా నీ శరీరమందు బుట్టిన జడరూపమైన తెలివి సుమా?

సన్యాసద్వయము = బాహ్యసన్యాసమనఁగా నపరోక్షాత్మ విజ్ఞాన శూన్యులై శిఖాయజ్ఞోపవీతములను మాత్రము త్యజించి కాషాయ వస్త్రధారులై యంతఃకరణ సంకల్ప రహితముగాక నుండుట. అంతర సన్యాసమనఁగా పరోక్షాపరోక్షము లనేకముఁ జేసికొని యంతఃకరణ శూన్యులై శాశ్వత తత్త్వము పొందియుండేది. ఇందుకు శ్రుతి ప్రమాణ మేమనఁగా (కర్మత్యాగాన్న సన్యాసో న ప్రేషో చ్చారణేనతు । సంధౌ జీవాత్మనో రైక్యం సన్యాసః పరికీర్తితః॥) అనఁగా కర్మానుష్ఠానమును విడిచిపెట్టుటవల్లను, మంత్రముల నుచ్చరించుట వల్లను, జపతపములుసల్పుటవల్లను, సన్యాసము సిద్ధింపజాలదు. జీవబ్రహ్మైక్యనిష్ఠయే సన్యాసమనఁబడును గాన యట్టినిష్ఠయే నిజమైనసన్యాస మనఁబడునుసుమా! (ఆ. వేషభాషలెఱిఁగి కాషాయవస్త్రముల్ కట్టినవుడె ముక్తి కలుగబోదు, తలలుబోడులైన తలపులు బోడులా విశ్వదాభిరామ.)

నవద్వారములు = రెండుచెవులు, రెండునేత్రములు, రెండు ముక్కురంధ్రములు, యొకనోరు, యొకగుదము, యొక గుహ్యము, వెరసి తొమ్మిది నవద్వారములనఁబడును.

అష్టచక్రములు = మూలాధారం, స్వాధిష్ఠాన, మణిపూరక, యనాహత, విశుద్ధ, యాజ్ఞా, సహస్రారములనెడి యెని మిది చక్రములనఁబడును.

అష్టవిధప్రమాణములు = 1 ప్రత్యక్షమనఁగా నేత్రములకు కనఁబడునట్టి నలుపు, తెలుపు, యెరుపు, పసుపు, పచ్చ, మిశ్రవర్ణము, పొట్టి, పొడుగు, లావు, సన్నము యనెడి దశవిధరూపములు. ప్రత్యక్షమనఁబడును. ఆ దశవిధరూపములున్ను, రూప తన్మాత్ర... ...న్ని భూతములయొక్క గుణములుగా నున్నవి కాఁబట్టి యవి బ్రహ్మముగాజాలవు. మరియు (యద్దృశ్యం తన్నశ్యం) యనఁగా నేత్రములకు కనఁబడు వస్తువులన్నియు నశిం చునట్టివి. పరబ్రహ్మము నేత్రములచే చూడబడనిది గాన యప్రత్యక్ష మనఁబడును. 2 అనుమానమనఁగా నొక యడవియందు మిక్కిలిపొడుగుగానుండెడు యొక పర్వతముమీద పొగలేచుచుండగా దానినిఁ జూచిన మాత్రమున యగ్ని మనకండ్లకుకనఁబడవచ్చు ఆపొగకు కారణమగు యగ్ని పర్వతమందుండవచ్చునని భావిం చుటే ననుమాన మనఁబడును. అనఁగా కార్యమునకు కారణమున్ను, కారణమునకు కార్యమున్ను గలదని వాదించుట యనుమానమనఁబడును. (శ్లో॥ కార్యోపాధి గతో జీవః కారణోపాధిరీశ్వరః। కార్యకారణ నిర్ముక్తొ

పూర్ణబోధో విశిష్యతే॥) అనునట్లు మాయకారణము గాను యవిద్య కార్యముగాన మాయా ప్రతిబింబమగు ఈశ్వరుడున్ను, యవిద్యా ప్రతిబింబమగు జీవుడున్ను, వీరిద్దరే కారణోపాధిని కార్యోపాధిని పొందినవారగు చున్నారు. పరబ్రహ్మము కార్యకారణము/లు రెండున్ను లేనిదిగానున్నది గాన యనుమాన రహితమైయునది యనఁబడును. 3 ఉపమాన మనగా స్వజాతీయ, ~~విజాతీయ,~~ స్వగతభేదములు లేనిది గాన యుపమాన రహితమైనది. 4 శబ్ద మనగా చెవులకు వినఁబడునట్టి శివ, కేశవ, హరి హరాది నామములే శబ్దము లనఁబడును. (శ్రుతి;—ఆకాశస్య గుణశ్శబ్దః, నిశ్శబ్దో బ్రహ్మ ఉచ్యతే॥) అనఁగా శబ్దములన్నియు నాకాశముయొక్క గుణమేగాని, పరబ్రహ్మము శబ్దము లేనిది గాన శబ్దరహితమనఁబడును. 5 అర్థాపత్తనఁగా నెక్కడైన నొకచోట నున్నదని నిశ్చయించుట. అయితే నొక్కచోటనే యున్నదని చెప్పబడక పరబ్రహ్మము క్రింద మీద ప్రక్కలోపల వెలుపల అక్కడ నిక్కడ నెక్కడనున్న సర్వ పరిపూర్ణముగా నున్నది గాన యట్టి బ్రహ్మము యర్థాపత్తి రహితమైనది. 6 అభావ మనఁగా నసత్యముయిన వస్తువు అయితే పరబ్రహ్మము కాలత్రయమునందును నాశములేక సత్యముగా నుండుటవలన యట్టి

పరబ్రహ్మము యభావ శూన్యమైనదని యనంబడును. 7 ఐతిహ్యమనంగా నప్పటప్పటికి నూతనము నూతనము గానచ్చుచు పోవుచు నుండుట యైతిహ్య మనంబడును. ఇట్లు జీవేశ్వర జగత్తులే ప్రళయ ప్రళయములకు పలు మారు పుట్టుచుచచ్చుచు నుండువారుగాని, పరబ్రహ్మ ము రాకపోకలు లేనిదిగాన యైతిహ్య రహితమైనది యన్నబడును. 8 సంభవమనంగా నొకటిగా నుండుట మరల యనేక భాగములుగా భేదపడుట, యిట్టి మూర్త్యా కార్యములేగాని పరబ్రహ్మమునందు లేవు గాన పరబ్ర హ్మము యసంభవమన్నగా, సంభవప్రమాణము లేనిది యనంబడును. (శ్రుతి;—ననిరోధోన చోత్పత్తిర్న బద్ధో నచ సాధకః, నముముక్షు ర్నవై ముక్త ఇత్యేషా పర మార్థతా॥) అనంగా ఓ చినువరులారా! పరబ్రహ్మము (నిరోధము లేనిది) అనంగా నాశము లేనిది. (ఉత్పత్తి లేనిది) పుట్టుక లేనిది మరియు నా పరబ్రహ్మము కర్మ బద్ధమైనదిగాదు. అదియే సాధనాభ్యాసియు గాదు. (సాధనచే లభ్యమైనదిగాదు) మోక్షాపేక్ష గలిగినట్టి ముముక్షువున్నుగాదు మరియు నా పరబ్రహ్మము నిత్య ముక్తమైనదిగాని దని కొకప్పుడు బంధమును మరియు కప్పుడు ముక్తియును లేదు. అనంగా దానికి బంధమో క్షములు లేనిది సుమా?

నాదబిందుకళలు = నాదమనఁగా నా పరాశక్తి యనెడి బిందువును భేదించుకొని పుట్టిన పరా, పశ్యంతి, వైఖరీ, మధ్యమ, ఈశాన్య రూపములైన పంచవిధ వాక్కుల యొక్క ధ్వని సమూహనాదమనిపించుకొనును. (అనుభవ మేమన) ప్రతి నిమిషమును సోహం హంసో హమని యుచ్ఛ్వాస నిశ్వాసములు నాదమగుచున్నే యున్నది. అది యనాహతము దానంతటనదే మ్రోగుచున్నది. ఆ ధ్వనిపేరే నాదము. యీ నాదమే పరమునకు త్రోవయైయున్నది. ఇది పరమ హంసులకే దీని రహస్యము తెలియును. బిందు వనఁగా మనోబుద్ధి చిత్తహంకారముల కుత్పత్తి స్థానమగు నే మహదంకారము గలదో యందుకు బీజభూతమైన మూల ప్రకృతి యనెడి పరాశక్తి బిందువనఁబడును. (అనుభవ మేమన) యీ మనస్సునకే యిన్ని నామధేయములు గలవుసుమా. సర్వము మనస్సేగాని యితరమేమిలేదు. కళయనఁగా క్షేత్రజ్ఞుఁడు, చైతన్యుఁడు, జీవుఁడు, వీండ్ల సమూహమునకే "కళ" కళయనగా = ప్రకాశము, జ్యోతి, వెలుగు యోగియైన వానికీకీటులు తెలియును.

అభిమానము = జడములైన దేహేంద్రియ మనోబుద్ధిచిత్తహంకారాదులే తాననుకొనుట నభిమానమనఁబడును. ఇదే భ్రాంతి: దీని పేరే మోహము. జడములనఁగా

ప్రాణములు లేనివి. నిర్జీవవస్తువులు (ఉదాహరణ; పుస్తకము, కాగితము, ఱాయి, కలము మొదలగునవి.) అజడములనఁగా ప్రాణముగల జీవజంతువులు. (ఉదాహరణ;—కాకి, గుఱ్ఱము, పిల్లి, దోమ, మనుజుఁడు మొదలగునవి.)

జాతి = జాతియను పదమునకు సంస్కృతమునందు వర్ణమని చెప్పఁబడును. వర్ణమనఁగా రంగనిభావము. లోకమున పురుషజాతి స్త్రీజాతులని రెండే జాతులు గలవు. మరి యొకవిధము విచారించెదము. అదేమన సత్యవాదనిన్ని యసత్యవాదనిన్ని రెండు జాతులు గలవు. ఇంతకన్న మరివేరే జాతులు గనబడవు. ప్రతీదిన్ని రెండేవిధములు యెట్లనఁగా జననము, మరణము, మంచి, చెడ్డ, ఉచ్యము, నీచము, సుఖము, దుఃఖము, పుణ్యము, పాపము, స్వర్గము, నరకము, బ్రాహ్మణుఁడు, శూద్రుడు మొదలగు ద్వంద్వములుగలవు. నిజమగు బ్రహ్మము ద్వంద్వాతీతుఁడుసుమూ? ఇట్లు తెలుసుకొన్నవాఁడే ముక్తుఁడని వేదాంత సిద్ధాంతము.

పునర్జన్మము = తిరిగి పుట్టుటని యర్థము. జీవన్ముక్తి వర్ణన చేయఁబడుచున్నది. ఓచదువరులారా! సావధానముగా నాలకించవలయును సుమూ? (శ్లో॥ జీవన్ముక్తి స్తుతద్విద్వాన్ పూర్వోపాది గుణాంత్సృజేత్ । సచ్చిదానంద

రూపత్వా ద్భవేద్భ్రమరకీటవత్॥) అనఁగా జీవన్ముక్తి గల బ్రహ్మవేత్త పూర్వోపాధులన్నియు విడిచిపెట్టి యనఁగా జడములైన దేహేంద్రియప్రాణ మనోబుద్ధి చిత్తహంకారముల తానుగావని విడిచిపెట్టి తానఖండ సచ్చిదానందపరబ్రహ్మమని నిశ్చయజ్ఞానము గలవాఁడై భ్రమరకీటక న్యాయవంతుగానుండును. అనఁగా పూర్వగుణములన్నియు విడిచిపెట్టి సద్గుణైశ్వర్య సంపత్తిగల వాఁడై ప్రకాశించుచుండును. ఏప్రకారముగా నన్యజాతి పురుగు భ్రమరమయినదో యాప్రకారముగా జీవగుణములన్ని విడిచిపెట్టి (సత్యజ్ఞాన మనంతం) లేక సచ్చిదానంద నిత్యనిర్మలలక్షణముగలవాఁడై ప్రకాశించుచుండుటయే (పునర్జన్మమనియొక్క ముఖ్యాభిప్రాయముగాని మరియొక భావముగాఁజాలదనుమా?) అందుకాచార్యులవారిట్లు వ్రాసియున్నారు. ఏమనఁగా (పునరపి జననం పునరపి మరణమని వ్రాయఁబడియున్నది.) ఈయర్థమే యథార్థమైన యర్థముగాని తక్కిన యర్థములు మిథ్యలయినవి సుమా?

పండితుఁడు = తెలిసినవాఁడని యర్థము. దేనిని తెలియుటా? అనఁగా తన్నుతా దెలుసుకొనుట. (శ్రుతి; ఆత్మాన మరణం కృత్వా ప్రణవం చోత్తరారణిం । జ్ఞాన నిర్మథనాభ్యాసా దహేత్కర్మ సపండితః॥) అనఁగా మనస్సు

క్రిందను ప్రణవం మీదనున్న యర్ధాంశ్ చేసి జ్ఞానము
ద్వారా కర్మలన్నియు భస్మము చేయుచు నున్నవాఁడే
పండితుఁడు. (శ్లో॥ అమేధ్యపూర్ణం క్రిమిజాల సంకులం
స్వాభావదుర్గంధమశౌచ మధ్రువం। కళేబరం మూత్ర
పురీష భాజనం రమంతిమూఢాః విరమంతి పండితాః॥)
అనఁగా చీముమలమూత్రములతో నిండియుండిన దేహమే
తానను కొనువాఁడే మూఢుడు. తానవి కానను వాఁడే
పండితుఁడు సుమా? (గీ. చీమునెత్తుర్గ ఛేతతు [illegible]
[illegible]దుంను। మూత్రమలసంయుతంబుపై ముదికితోలు। కం
డలెముకలు ప్రేవులు నిండియుండు। యిట్టి దేహంబులం
దవ స్తేమి చెప్పుమా?) యిటువంటి దేహమును తాను
గానని వాఁడే పండితుఁడనబడుచున్నాఁడు సుమా గ్రం
థములు చదివినవాఁడు లోకపండితుఁడు తన్ను తా దెలి
సినవాఁడే పండితుఁడని వేదాంత సిద్ధాంతము. ఎక్కన
వాడెన్ని శాస్త్రములు చదివినవాఁడైనను పండితుఁడు
గాఁజాలఁడు సుమా? అందుకే వేమనగారి వాక్యమేమ
నఁగా (పద్యము॥ తన్ను తా దెలియని తగ వేదములు వెట్టి।
యన్య సంపద మమునావు వెట్టి। యాగశాస్త్రములను
యా పురాణములను। జబ్బు లనుదు [illegible] వేమా.)
తత్త్వచింత - నిత్యానిత్య వివేకము గలవాఁడై యనిత్యమ
గు [illegible] జగత్తునందున్న [illegible]

గీ, నిత్యమగు పరబ్రహ్మమైన యాత్మను ధ్యానించుచు తన్మయముగానుండుటే తత్వచింతయనఁబడునుసుమా? ధ్యానశ్లోక మేమనఁగా, (నాహం దేహో నేంద్రియాణ్యంతరంగం- నాహంకారః- ప్రాణవర్గో నబుద్ధిః- దారాపత్య క్షేత్రవిత్తాది దూరసాక్షిః- ప్రత్యగాత్మా శ్శివోహం॥) అని సదా ధ్యానించుచుండవలయును. దీనిని యనుభవముద్వారా గ్రహించవలెను.

సప్తావరణములు = 1 దుఃఖము, 2 జన్మము, 3 కర్మము, 4 అభిమానము, 5 అవివేకము, 6 అజ్ఞానము, 7 మాయ, అనంతట గలిగినది. ఈ సప్తావరణములచే జీవుఁడు గప్పుకొనబడియున్నాఁడు. ఇవి విడిపించుకొన్న వాఁడే ముక్తుఁడని వేదాంత సిద్ధాంతము సుమా?

దేహత్రయము = స్థూలము సూక్ష్మము 2, కారణము, శీర్యతే- శరీరః, దహ్యతే- దేహః అని వ్యుత్పత్తి, అర్థమేమనఁగా స్థూలదేహమనఁగా యిరువదియైదు తత్త్వములే స్వరూపముగాగలది. అందులోపల మనోబుద్ధులు రెండున్ను, సూక్ష్మ జ్ఞానేంద్రియములయిదున్ను, సూక్ష్మ కర్మేంద్రియములయిదున్ను, పంచప్రాణవాయువులైదున్ను మొత్తము పదియేడు తత్త్వము లొకటిగాగూడి సూక్ష్మశరీరమనఁబడును. ఈసూక్ష్మశరీరము యెటువంటి కృతమైనది. సూక్ష్మదేహమనఁగా కండ్లకగుపడనది.

దీనికే లింగదేహమనఁబడును. అనఁగా లింగం లీయతే గమ్యతే నవిద్యతే. శ్లో॥ (వికారో లీనరాహిత్యం గకారో గమ్యవర్జితం.) అని గలదు. అందుచేత లింగ దేహమని పేరు వచ్చినది. కారణదేహమనఁగా శ్రుతి:— అనాది మాయా సుప్తోజీవః॥ ఈ జీవుని కనాదిగా గలిగియుండు జ్ఞానమే కారణదేహము. స్థూలసూక్ష్మదేహ ములు గలుగుటకు కారణమైన కారణదేహము. కావున చదువరులారా! దేహత్రయాతీతమైనదే యాత్మానుభవముఁ బొందినవాఁడే ముక్తుఁడని వేదాంత సిద్ధాంతము. లోకమున నందఱును (శరీరమాద్యం ఖలు ధర్మసాధన) మని గలదు. దాని నిజాభిప్రాయము దెలియకుండానున్నారు. ఇదిగో నిప్పుడు వ్రాయబడుచున్నది. శరీరమున కాది లేదు, శరీరమునకు మూలము లేదు, అంతమందు లేదు నడుమ నగబడుచున్నది. మరణించిన వెనుక దేహము లేదు పుట్టకముందును దేహము లేదు. మధ్యమున గనఁబడుచుండును. పద్యము॥ జననమరణములకు పరిస్వతంత్రుఁడుగాఁడు। తుదనుకర్త కాడు మొదలు కాడు। నడుమకర్తయనుట నగుబాటుగాదొకో। విశ్వ॥ కావున శ్లో॥ క్షణం చిత్తం క్షణం విత్తం క్షణం జీవితమావయోః। యమస్య కరుణానాస్తి ధర్మస్య త్వరితాగతిః॥ కావున యెప్పుడో యేక్షణమునందో యిప్పుడో యీవేళనో మృ

మృత్యువు తప్పదు గదా? గనుక దేహముండునంతలో సకల వేదశాస్త్రపురాణేతిహాసములలో సారమైన పురుషార్థములగు ధర్మార్థకామమోక్షము అందులో సారమైన పరమపురుషార్థమైనది (మోక్షము) ఆమోక్షము యీ నీటిబుగ్గయగు దేహముండునంతలో సద్గురుద్వారా పొందవలెను. (మర్త్యభోమానుషో దేహో దేహినాం క్షణభంగురః॥) అందు నిమిత్తమే (శరీరమాద్యంఖలు ధర్మసాధన) మనుచుందురు అందరునెవరు కార్యమేమి యున్నది. నిజము నిలకడమీద దెలియును. అబద్ధమప్పుడే తెలియును నిజమప్పుడే బోధపడదుసుమా? ఈ శరీరత్రయమును కొందఱు మూఢులు. (ఉ॥ కాయమనిత్యమటంచు దెలివి గానక మంత్రలయాదియోగసి । పా యములైన సిద్ధులను ప్రజ్ఞలుగా దలపోసిమూఢులై । మాయల నందువారు నసమంత్రపు యోగులుగాని ముక్తికిన్ । డాయగలేరు వీరలకు డంభమె మోక్షము తెంచిచూడగన్॥) మరికొందఱు పామరులు. (ఉ. అంబరయానసిద్ధులకు నాసలుసేయుచు మంత్రతంత్రనా । డంబవృత్తిగొందరు విడంబమునొందుటగాని ముక్తిచే । తంబునలేదు వారలకు ఖ్యాతియె సంస్కృతి వెంటనంటెలో । కంబుల ద్రిప్పుచుండు కడగానగనియ్యక రాజశేఖరా॥) కాబట్టి ఓ చదువరులారా! దేహమని

త్యమనుటకు రుజువు యీాదిగువను వ్రాయబడుచున్నది. ఏమనఁగా జాగ్రత్స్వప్నములలో స్థూలసూక్ష్మ భోగ ప్రదములగు కర్మలుండునని గ్రహించేటి తెలివి యుండుటవల్లను, దేహముండునని తెలియవచ్చినది. గనుక దేహముండినచో కర్మలుండును కర్మలుండినచో దేహముండును సుషుప్తియందు (గాఢనిద్రయందు) స్థూల సూక్ష్మ భోగప్రదములను గ్రహించేటి తెలివి లయించి పోవుట వలన కర్మలు లేవు. గనుక కర్మలు గ్రహించేటి తెలివి లీనమగుటచే దేహములేదు. (సుషుప్తికాలే సకలేవిలీనే) అనఁగా సుషుప్తి కాలమందు సమస్తము లయించిపోవును. మరియు నిద్రావస్థయందు యీ యీశ్వరరూపియగు యాత్మయే నామరూపరహితుఁడుగా నున్నాఁడు. (శ్లో॥ మయ్యేవ సకలం జాతం మయిసర్వం ప్రతిష్ఠితం । మయిసర్వం లయం యాంతి తద్బ్రహ్మాద్వయ మస్మ్యహం॥) అట్టి యీశ్వరుని యందు సకలము పుట్టుచు లయమగుచున్నది సుమా? రోజు మనకు సుషుప్తియందు తెలివి లయించిపోవుచుండును. తిరిగి పుట్టుచుండును. ఇట్లు తెలివి రాకపోకలే జనన మరణములని శ్రీ భగవద్గీతాశాస్త్రమందు రెండవ యధ్యాయమునం దిట్లు చెప్పఁబడి యున్నది. (శ్లో॥ అథచైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృ

తరి॥) అనఁగా సదా చైతన్యము (తెలివి) పుట్టును మర ణించుచుండును. పుట్టనప్పుడును మరణించినను వెనుక నేమగునో త్రిమూర్తులగు బ్రహ్మవిష్ణు మహేశ్వరులకు సహితము దెలియఁబడఁజాలదు సుమా? గనుక నెందుకు శోకించెదవని శ్రీకృష్ణభగవానుఁడు యర్జునునికి బోధిం చెను. మరియును శ్రీమద్భగవతమందు పద్యమేమ న. (ఏను మృతుండను నాదునని యెంత భయంబు మనం బునఁ బలక । మానుము సంభవంబుగల మానవకోట్లకు చావునిక్కమా । గాన హరి తలంపుమిక గల్గదు జన్మము నీకు ధాత్రిపైఁ । మానవనాథ పొందెదవు మాధవ లోక నివాస సౌఖ్యమున్॥ అని శ్రీశుకులవారు పరీక్షి న్నరేంద్రుని కుపదేశించెను. యిందుకు సరియైనది. (శ్లో॥ సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ । అహం త్వాం సర్వ పాపేభ్యో మోక్షయిష్యామి మాశుచ॥) అనఁగా ధర్మా ధర్మములుగల చైతన్యమును (తెలివిని) సద్గురు కటాక్షముచే విడిచి పెట్టుము. నీవయిన చైత న్యము పోవునని శోకింపవలదు సుమా? నిన్ను సర్వపా పములనుండి నేను విడిపించగలను. భయమేమి లేదు సుమా? కాబట్టి ఓ పెదవారలారా! (శరీరమాద్యం ఖలు ధర్మసాధనం) మని పెద్దలనినమాట

ముక్తిత్రయము:- జీవన్ముక్తి, విదేహముక్తి, సద్యోముక్తి లేక నిత్యముక్తి యని మూడువిధములు. అందు జీవన్ముక్తియనగా (శ్లో॥ జీవన్ముక్తిస్తు తద్విద్వాన్పూర్వోపాధిగుణాంత్యజేత్। సచ్చిదానందరూపత్వాద్భవేద్భ్రమరకీటవత్॥ అని యాత్మబోధలో చెప్పబడియుండినట్లు బ్రహ్మనిష్ఠాగరిష్ఠుడు తన స్థూలసూక్ష్మకారణోపాధుల యొక్క గుణములను విడిచిపెట్టి సచ్చిదానంద స్వరూపుడగుటచే భ్రమరకీటకన్యాయవత్ గానె పోయినారు. అతండే జీవన్ముక్తుడు. (అనంగా తురీయానుభవము గలవాడనుట) ఇదే సవికల్పసమాధిస్థుండను సుమా? నిత్యము జీవన్ముక్తులగుచునే యున్నారుగాని యట్టిసంగతి పామరులకు తెలియదు. సుషుప్తియందు చక్కగా విచారించుము. తురీయాతీతానుభవముగలవాండు, విదేహముక్తుండు. అట్టి తురీయాతీతానుభవముగలవాండు సుషుప్తివలె తెలివియా తురీయాతీతావస్థయందు తెలిసి లీనమగుచుండునని గ్రహించునుగాన తురీయాతీతావస్థగూండ పరబ్రహ్మస్థితి గాజాలదని గ్రహించుము. అయితే తురీయాతీతావస్థలు రెండున్ను మాయాచైతన్యమే యగుచుండునుగాన యాతురీయాతీతావస్థ (విదేహముక్తి గాజాలదు.) ఏమని స్పష్టముగా తురీయాతీతము యవస్థలో నిదియని తెలియబడుచున్నది. మరియు (విదేహకైవల్యముక్తి

యేదనగా) తురీయ తురీయాతీతములుగానిదే విదేహ ముక్తియని పూర్వపు పెద్దలగు శ్రీమద్దక్షిణామూర్తి స్వాములవారు వ్రాసియున్నారు. ఏమనఁగా (శ్లో॥సాకారంచ నిరాకారం నిర్గుణంచగుణాత్మకం । తత్త్వం తత్పరమం బ్రహ్మ ఇతి వేదాంతడిండిమః॥ శ్లో॥ అవిద్యోపాధికోజీవః మాయోపాధిరీశ్వరః । మాయావిద్యా గుణాతీతా ఇతి వేదాంతడిండిమః॥) మఱియు నిత్యముక్తిలేక సద్యోముక్తియనఁగా, నెప్పటి కప్పుడే ముక్తి లభించును. బ్రహ్మజ్ఞానియే నిత్యముక్తుఁ డనఁబడును. బ్రహ్మజ్ఞాన మనఁగా తాను పుట్టక మునుపును పుట్టిన వెనుకను, పోయిన తరువాతను, స్వతసిద్ధముగా నుండే దేదియో దానిని తెలిసికొన్నవాఁడేసుమా? ఇదే పూర్వజ్ఞానమనఁబడును. తల్లి గర్భములో నుండునపుడు పూర్వ జ్ఞానములో నుండుదురు.

ద్వివిధమనోనాశనము= సరూపమనోనాశనమనినిన్ని, యరూపమనోనాశనమనినిన్ని రెండువిధములు. (అనుభవము) మనకు రోజు జీవన్ముక్తి యగుచునేయున్నది. మనస్సు సుషుప్తియందు లీనమగుచున్నది. తానెవ్వరో తెలియబడకుండ తెలివి లీనమగుచున్నది. తురీయమున తానెవ్వరో తనకు తెలిపినతరువాతను తెలివి మరిలీనమగుచున్నది. సుషుప్తిలో లీనమగుట స్వరూపమనోనాశన

మనఁబడును. తురీయమున యరూపమనోనాశన మనఁ
బడును. అనుభవమార్గమే మార్గము సుమీ?
బ్రహ్మచర్యము= (శ్రుతి;—ఏతద్భ్రూమధ్య రంధ్రస్థానాగ్రే
సూర్యచంద్రజ్యోతి ర్మండలాంతర్గత సహస్రదళ పద్మక
ర్ణిక కుహరకుండలీ మ్మస్తక చిదానందస్వరూప నాదబిం
దుకళాతీత తత్త్వమసి మహానుభావం ద్బ్రహ్మపరిపూ
ర్ణ సగుణనిర్గుణస్వరూపం) అనఁగా భ్రూమియుగరంధ్రస్థా
నాగ్రమందు సూర్యచంద్రయగ్ని మండలములుండును—
వీటియందు యారోహణావరోహణములను దిరిగి సహ
స్రదళ పద్మకర్ణిక కుహరాంతరమందున్న కుండలి యుండు
ను. ఆ కుండలి శిరస్సునందు సచ్చిదానందబ్రహ్మముం
డును. గనుక నిదియే పరమ కుండలియని యందురు.
ఇదియే నాదబిందుకళలతో గూడుకొనిన కారణ కుండ
లియందురు. కాఁబట్టి యిటువంటి కుండలిని భేదించు
టకు వివరమేదనఁగా. (శ్లో॥ గురువాక్యసుషుమ్నాయా
విపరీతభవేదపం। సోహంసోహమితిప్రోక్తా మంత్రోయో
గస్యఉచ్యతే॥) అనఁగా సప్తకోటిమహామంత్రములలో
నీ సోహమంత్రమే శ్రేష్ఠము సుమీ? (సోహం హం
సోహం) అనఁగా నీవేనేను, నేనే నీవనిభావము. జీవుని
వాచ్యార్థమును విడిచిపెట్టి లక్ష్యార్థమగు ప్రత్యగాత్మ
యును, ఈశ్వరుని వాచ్యార్థమును విడిచిపెట్టి లక్ష్యా

ర్థమగు పరమాత్మయును, ప్రత్యగాత్మే పరమాత్మ, పరమాత్మే ప్రత్యగాత్మయనియు, నైక్యానుసంధానమే సోహం హంసోహముయొక్క సారాంశము తేలినది. దీని పేరే ముఖ్యమైన భజన, దీనినే భజించలేక చాలా మంది చెడిపోయినారు. సర్వదా యుచ్ఛ్వాస నిశ్వాసములు వచ్చుచుపోవుచున్నది. ఇదే యైక్యానుసంధానము గనుబరుచుచున్నది. దీనిని గురుద్వారా తెలుసుకొన్నవాఁడే ముక్తుఁడని వేదాంత సిద్ధాంతము.

యథాకర్మతథారూపం = ఏయే కర్మలుచేసితే నాయారూపములగు (అనుభవము విచారించెదము) బంగారము దీసికొనివచ్చి యేయే పనులుచేసితే నాయారూపములగుచుండును. ఏట్లాగనిన, బంగారపు మురుగులుచేసితే మురుగులురూపమగును. ఉంగరములు పనిచేసితే నుంగర రూపమగును. ఆ ప్రకారముగానే యేజాతి రేతస్సు (శుక్లము) యాజాతి యోనులయందు పడితే నాయా జాతిరూపము లేర్పడును గాన, యొకజాతి యోనిలో నుండి మరియొకజాతిరూపము గాజాలదుసుమా? పామరులట్లాపుట్టునని నమ్మెదరుగాని జ్ఞానపండితు లట్లా నమ్మజాలరు.

యథాబీజం తథాంకురం = ఏయే విత్తను నాటితే నాయా మొక్క మొలచునేగాని మరియొక మొక్క మొలవజా

లదు సుమా?

యధాపిత తథాపుత్రః = తండ్రిగుణములెట్టివియో పుత్రుని గుణము లట్టివియేసుమా? తండ్రి యనఁగా పరమాత్మ యేసుమా? పుత్రుఁడనఁగా నాత్మసుమా? తండ్రి లక్షణములేవనఁగా సచ్చిదానందనిత్యనిర్మలములుఆత్మలక్షణములు గూడినవియేను ఇందుకు ప్రమాణమేమనఁగా (నాత్మావై పుత్రనామాసీత్)అనఁగానాత్మయేపుత్రుఁడుసుమా?దీనినిగురించి యిదివరకేవ్రాయబడుటచేమరి వ్రాయలేదు. (*As is the fother so is the son*) అనిఇంగ్లీషు (*Bibble.*) బైబిల్లో వ్రాయఁబడియున్నది. (జాతాబోధమయిసుతె) అని వ్యాసులవారనియుండిరి. పరిపూర్ణ బోధయనెడి పుత్రుఁడు గలుగుటచే జాతా సూచకముతో నుండెను. మరియు (హతామోహామయీమాతా) అనియుగలదు. అనఁగా మోహామనే తల్లి చనిపోయినది గనుక మృతాసూతకములో నుండెనుగాన జాతాసూతకములోనున్ను, మృతాసూతకములోనున్న యుండుటచే వ్యాస్తులవారెట్లు సంధ్యవార్చగలరని చెప్పెను. కాఁబట్టి పరిపూర్ణబోధయనే పుత్రుఁడని పేరు. మిథ్యా పుత్రులవలని లాభమేమియులేదు. జ్ఞాన పుత్రుఁడే పుత్రుఁడు. యిందుకే (అపుత్రస్య గతిర్నాస్తి) యని యందురు.

రాజయోగ అష్టాంగయోగములు.

యమ = వైరాగ్యము గలగడము.

నియమ = పూర్ణభక్తిని పొందడము.

ఆసన = సదా సంతోషమును పొందడము.

ప్రాణాయామ = మనోవృత్తులు నిలుపుట.

ప్రత్యాహార = నిత్యానంద వృత్తిని పొందడము.

ధ్యాన = సదా చిన్మయ స్వరూపమును జూచుట.

ధారణ = నిశ్చల దృష్టిని ధరించుట.

సమాధి = పరిపూర్ణాచలమందు నిరంతరము పొందడమే పూర్ణసమాధి.

జ్ఞాని వ్యవహారములు.

1 వచ్చినది వినువను, 2 రానిదికోరను, 3 సహజము మానను, 4 అయ్యేవానియందు యాశించను, 5 కానిదానియందు కోరికయుంచను, 6 వెనుకటిదానియందు వేడుకయుంచను, 7 ముందుదానియందు ముచ్చటించను, 8 అసత్యము పూనను, 9 నిష్ఠ మరువను, 10 నేను చేస్తానని యనను, 11 వినరానిది వినను. ఈరీతిని నియములుంచే వాడే జ్ఞాని యనంబడును సుమా?

ప్రశ్న:—విదేహకైవల్యము దేహేంద్రియాదులలో దేనికి సిద్ధించును?

ఉ. శ్రీ: —[illegible] సర్వ[illegible]ములై [illegible]ంద్రి
యములకు మోక్షము గావలయు నంటే[illegible] [illegible]
[illegible] [illegible] శరీరము [illegible] [illegible],
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
ములకె [illegible] [illegible] [illegible] గలిగి [illegible]
[illegible] చేతనత్వముగల [illegible] [illegible] [illegible]
కై [illegible] లేని [illegible] [illegible] దేహం
బునకు బంధమోక్షములు లేవన్ని, మరియు నింద్రి
యములకు మోక్షము గావలయు నంటేనా జ్ఞానేం
ద్రియములైయున్న కర్మేంద్రియములైయున్న [illegible]
[illegible] దేహమునకు [illegible]మై [illegible]
[illegible] దేహమును నడిపించుటయు బుద్ధి [illegible]
[illegible] కృత్యములు [illegible] [illegible]
[illegible] [illegible] వలన జడములైన [illegible]
[illegible] బంధమోక్షములు లేవన్ని, మరియు ప్రాణ
[illegible] మోక్షము [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] దేహం
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible]
[illegible]

వాయువే సర్వము గ్రహించుచున్నదని చెప్పిన యెడల స్వరూపమునువిడిచి స్వభావమునశింపరాదు. ఎందుచేత ననఁగా లోకంబున చక్కెరయందున్న మధురమూచక్కెరను విడిచిపోనేరనట్లు సుషుప్తియందు ప్రాణవాయువుండగా దెలివి నశించిపోఁగూడదు సుమా? అట్లాపోయినప్పుడు మరలరాఁగూడదుగా? కాఁబట్టి సుషుప్తియందు జీవముయుండిన్ని తెలివిపోవుటయున్ను మరలవచ్చుటయున్ను సంభవించుచున్నందున ప్రాణవాయువైనజీవమున్ను యింద్రియములవలెనే జడస్వభావములైనట్టు స్పష్టమగుచున్నది. గనుక జీవహంసకున్ను నేననెడి జ్ఞానములేనందున బంధమోక్షములు లేవనిన్ని యికనంతఃకరణమునకు మోక్షము గావలిసినంటివా? అంతఃకరణమనఁగా మనోబుద్ధిచిత్తహంకారములు నాలుగున్ను క్రమంబుగా సంకల్పవికల్ప నిశ్చయానుసంధాన, పాదరసమువలెచలించడము కర్తృత్వాభిమానధర్మము గలవై దేహేంద్రియములనడిపించినను యిన్నిటికిన్ని ప్రధానమైనకూటస్థచైతన్యముసర్వసాక్షియై యివి యంతఃకరణములని గుర్తెరుగుచుండుటవలన బంధమోక్షములు లేవనిన్ని యిట్లువిచారింపఁబడిన దేహేంద్రియ ప్రాణాంతఃకరణములు జడస్వభావములగుటవలన బంధమోక్షములుసంభవింపవని స్పష్టముగా దెలియఁబడుచున్నది.

కాబట్టి యిన్నిటికిని ప్రధానమైన వస్తువేట్టిదని విచారిం చగా యేయొక్కవస్తువు దేహేంద్రియాదులకుసాక్షియై సర్వమునెఱుఁగుచున్నదో యేయొక్కవస్తువువలన సమస్తవస్తువులును దెలియఁబడుచున్నవో యేవస్తువొకటిలేకుండిన సర్వము దెలియఁబడకున్నదో యట్టి ప్రజ్ఞానచైతన్యమే తానైన ప్రత్యగాత్మయనిన్ని దేహాభిమానియనిన్ని యహంపదవాచ్యుఁడనిన్ని కూటస్థుఁడనిన్ని యంతర్యామి యనిన్ని స్వస్వరూపానుభవము సిద్ధించుటకొఱకు యాత్మయొక్కటియే నొక్కొక్క కారణమునుఁబట్టి వేరువేరు నామధేయములు గలవు. పాంచభౌతిక శరీరమే రథమును, కూటస్థాత్మయే రథికుడును, బుద్ధియే సారథిని, యింద్రియములే గుఱ్ఱములును, మనస్సే కళ్లెమును గాగల యీదేహి కర్తృత్వ భోక్తృత్వాహంకారములు గలిగి జననమరణ దుఃఖములు బొందుచుండుటవలన నేను నాది జ్ఞానముగలిగి దేహాభిమాన పరవశత్వమున సుఖదుఃఖము లనుభవించుచున్న కూటస్థాత్మకేజీవభ్రాంతి సంభవించియున్నందున యిట్టి యజ్ఞాన ప్రతిబంధ యుక్తుఁడగు ప్రజ్ఞాన పురుషునకేమోక్షముగాని తక్కిన జడస్వరూపములకు బంధమోక్షములు రెండును లేవని సద్యోమోక్షబోధినీ తాత్పర్యము. మరియు ముముక్షువుకు యాత్మసాక్షా

త్కారసాధనమైన తురీయలక్షణమెటువంటిదనఁగా స్వ స్వరూపసందర్శనయోగమైన తురీయసమాధియెటువంటి దనఁగా సాధన తురీయమనిన్ని సహజతురీయమనిన్ని రెండువిధములు. అందు సహజ తురీయమనఁగా నిర్వి కల్ప సమాధియనిన్ని సాధన తురీయమనఁగా సవికల్ప సమాధియనిన్ని యందుసాధన తురీయమువలన యాత్మ సాక్షాత్కారమున్ను సహజతురీయమువలన బ్రహ్మసా క్షాత్కారమునుసిద్ధించును. తురీయ తురీయాతీతముల కతీతమైనదే నివృత్తియోగికిబ్రహ్మానుభవమే నిజమగు బ్రహ్మము. కొందఱుమూఢులు తురీయ చైతన్యమే బ్ర హ్మానుభవమని నమ్మియుందురు అదిసరిగాదు. (గీ॥ శ్రు తియుక్త్యనుభవము లేకయే। మతిహీనుని బల్కినట్టి మాటలుచూడఁగ। సత్యమని నమ్మగారాదది। యతులి తముగ పూర్ణపదవి యందదువేమా॥) కొందఱు శృ తులే ప్రమాణముగా నెంచుదురు. కొందఱు యుక్తులే ప్రమాణముగానెన్నుదురు. మరికొందఱు యనుభవమే ప్రమాణమనియెన్నుదురు. అయితే మరికొందఱు శ్రుతి యుక్త్యనుభవములమూటిని ప్రమాణముగా నెంచబను ను. అన్నిటికిని యనుభవమే శ్రేష్ఠముసుమా? (సీ॥ ఏజా తివాఁడైన నేనీతివాఁడైన నేజాడవాఁడైన నెవ్వఁడైన। రాజయోగ సమాధి రాజ్యాభిషిక్తుఁడై వెలిచూపు

లోచూపు వీఁపుచూపు। లోచూపుచూపంగ లోకా
స్తమయమునై పంపువెన్నెల బయల్నిండి వెలుగు।
లోపీనమైయంత లోతనుపుసమర్చి యెదురుదన్నెటిఁగెడి
యెఱుకమరచి। హాయికిని నోర్చె చిత్సుఖోపాయుఁడ
గుచు। యెవనిదో రాజ్యమైయున్న యెఱుకమంతుఁ।
డాత్మ విజ్ఞాన సద్గురుం డార్యపూజ్యుఁ। డాదిదేవుండు
నాతండెయ్యరఘుచరిత॥) అని శ్రీశుకులవారు ధర్మరాజు
నకుబోధించెనని శ్రీరామ స్తవరాజమునందు వ్రాయఁబడి
యున్నది. కొందఱుమూఢులు (ఉ॥ పెద్దలసేవఁజేసినను
బెంపగుఁగాక ప్రధాభిమానులై। గద్దఱిసుద్ధులం దగిలి
కానక మూఢులుకొందఱుర్విలోఁ। బ్రొద్దులు పుత్తురట్ల
చెడిపోవక సామిని భక్తిఁ గొల్చినన్। దద్దయు మోక్ష
మబ్బుగద దాశరథీ జనకాత్మజాధిప॥ ఈగ్రంథము శ్రీ
కాశీక్షేత్ర నివాసుఁడగు శ్రీమత్పరమహంసావధూత
దిగంబరస్వాములవారి ప్రియశిష్యుఁడగు, శంకరమంచి
లక్ష్మీ నృసింహ రాజయోగీంద్రుల వారి ప్రియశిష్యుఁ
డగు పూడిపెద్ది - సాంబశివరావుచే ప్రస్తు నవ నాగరీ
కుల కత్యంత యుపయోగనిమిత్తమై శ్రుతియుక్తి యను
భవములతో వ్రాయఁబడినది.

వేదాంత కఠిన పదార్థ మంజరి.

సంపూర్ణము.

సామెతల తత్త్వ రహస్యార్థబోధిని వచనము. ౦ ౫ ౦

తారకామృతసారము. ౦ ౪ ౦

కాళహస్తిమాహాత్మ్యము వచనకావ్యము. ౦ ౪ ౦

భక్తలీలామృతము ౬౩ శివభక్తుల చరిత్రములుగలవి. ౧ ౦ ౦

రామకృష్ణ పరమహంస దేవగారి దివ్యజీవిత ఉపదేశవాక్యములు. ౦ ౮ ౦

సప్తఋషిస్తోత్ర రామస్తవరాజము. ౦ ౨ ౦

వారుణీపుటోదయ శంభులింగోపాఖ్యానము. ౦ ౨ ౦

శ్రీరామలింగేశ్వర శతకము. ౦ ౨ ౦

మార్కండేయచరిత్ర స్త్రీలపాట. ౦ ౧ ౬

హాస్యరసమంజరి. ౦ ౧ ౦

వినోదకథామంజరి. ఇందు ౪౭ కథలుగలవు. ౦ ౪ ౦

సకల సువిచారసంగ్రహము. ౦ ౬ ౦

రాజయోగానందము. ౦ ౬ ౦

తత్త్వార్థముక్తాకలాపము వచనకావ్యము. ౦ ౨ ౦

హఠయోగప్రదీపిక ౧౨౦ యోగాసన పటములు గలవు. ౩ ౦ ౦

రాజయోగ రత్నాకరము. ౨ ౦ ౦

ముముక్షుజనకల్పకము. ౦ ౬ ౦

శ్రీమన్నారాయణ స్తోత్రకదంబము. ౦ ౨ ౦

ఘటశోధని వచనము. ౦ ౮ ౦

విష్ణుపురాణము. ద్విపదకావ్యము. ౦ ౧౦ ౦

ముహూర్తసంగ్రహము. ౧ ౨ ౦

వాస్తుఫలసంగ్రహము. ౦ ౧ ౦

అర్థపంచకము. ౦ ౨ ౦

ఘటికాద్రి రామదాసుచరిత్రము. ౦ ౪ ౦

చిత్రాంగినాటకము. ౦ ౪ ౦

జాతకచంద్రిక. ౦ ౨ ౦

వేమన జ్ఞానమార్గపద్యములు. (౩౦౦౨) ఇందు నీతి, ఆచారము, ధర్మము, వేదాంతము మొదలగు పలువిషయముల గురించి వేమనగారిచే రచియింపఁబడి మేలయిన దళసరి కాగితములయందు పెద్ద అక్షరములలో ముద్రింపఁబడి సీమ కాలికోగల మేలైన బైండుచేసియున్నది. ౨ ౦ ౦

వేమనపద్యములు. ఆయా జాతులయొక్కయు ఆయావిషయముల యొక్కయు వివరణములు వెవ్వేరుగా దెలియునట్లు విజిభంపఁబడి యున్నది, (౧౮౦౦) పద్యములుండును. ౦ ౧౨ ౦

అవధూతగీత. ఇది మూలమును దానికి సరైనటీకయు తాత్పర్యమును గల్గి అపరోక్ష జ్ఞానమంతయు విస్తరముగా బోధించుచున్నది. ౧ ౦ ౦

నిర్గుణాత్మజ్ఞాన సంయోగ కందార్థరత్నావళి అనెడు, అచల ప్రబోధము. ౦ ౬ ౦

అమృతబిందోపనిషత్తు. శ్లో. తా. ౦ ౨ ౦

జీవతత్త్వప్రబోధ కుసుమావళి. ౦ ౩ ౦

అచలగీతరత్నావళి ౨౬౦ పద్యములు. ౦ ౩ ౦

శ్రీసుదర్శన రామానుజదాసు కీర్తనలు. ౧ ౦ ౦

సుందరకాండము. తాత్పర్యసహితము. ౧ ౦ ౦

భగవద్గీతలు. తాత్పర్యసహితము. ౦ ౧౪ ౦

భగవద్గీత వచనకావ్యము. పాకెట్టుసైజు. ౦ ౪ ౦

అప్పకవీయము శుద్ధప్రతి గ్లేజు కాకితములు. ౧ ౦ ౦

డిటో సాధారణ కాకితముగలది. ౦ ౧౨ ౦

బృహజ్జాతకము టీకాసహితము. ౦ ౧౦ ౦

కాలామృతము శుద్ధప్రతి. ౦ ౬ ౦

డిటో గ్లేజుకాగితములు. ౦ ౮ ౦

వేదాంతరత్నాకరము. శ్లో. తా. శంకరాచార్యవిరచితం. ౦ ౮ ౦

ఇంక[illegible] తాంధ్ర గ్రంథములు దొరకును, వల[illegible] దిగువ విలాసమునకు వ్రాసికొనవలయును.

[illegible] సమ్మె[illegible] త్యాగరాయసెట్టి.

శ్రీరాజరాజేశ్వరీ నికేతన ప్రెస్,

[illegible]చాకలపేట మద్రాసు.

పుస్తకముల జాబితా.

మంత్రత్రయి తాత్పర్యసహితము.	౦ ౬ ౦
శేషధర్మము వచనకావ్యము.	౦ ౧౦ ౦
ఆంధ్రనామ సంగ్రహము. ఆంధ్రనామశేషము సటీకము.	౦ [illegible] ౦
రత్నమాలికాపరిణయం హరికథ.	౦ ౩ ౦
హరిశ్చంద్రోపాఖ్యానం హరికథ.	౦ ౩ ౦
శ్రీకృష్ణదేవునిచరిత్రము.	౦ ౩ ౦
భగవద్భజనకీర్తనలు.	౦ ౩ ౦
సీమంతినీచరిత్రము యక్షగానము.	౦ ౩ ౦
పినాకినిమాహాత్మ్యము ద్విపదకావ్యము.	౦ ౪ ౦
స్తోత్రరత్నపంచకము.	౦ ౪ ౦
సంగనాచి చరిత్రము.	౦ ౮ ౦
లోకరహస్యము.	౦ ౪ ౦
కవిరాక్షసీయము.	౦ ౪ ౦
రుద్రకోటిమాహాత్మ్యము తాత్పర్యసహితము.	౦ ౮ ౦

ఇంకను అనేక సంస్కృతాంధ్ర గ్రంథములు దొరకును, వలయువారు దిగువ విలాసమునకు వ్రాసికొనవలయును.

పమ్మి - త్యాగరాయసెట్టి.
శ్రీరాజరాజేశ్వరీ నికేతన ప్రెస్,